# 9

# కేవలం సత్యము మాత్రమే

రెండవ యోహాను క్రొత్త నిబంధననుండి ఒక్క అధ్యాయంతో ఉన్న పుస్తకాల్లో ఒకటి. దానిలో వచనాలను గమనించినట్టయితే బైబిల్ అంతటిలో అతి చిన్న పుస్తకం అయివున్నది.[1] దీంట్లో 13 వచనాలు ఉన్నాయి. అదే 3 యోహానులో 14 వచనాలున్నాయి, ఫిలేమోను, యూదా పత్రికల్లో ఒక్కొక్కదాంట్లో 25 వచనాలు ఉన్నాయి. పాత నిబంధనలో ఓబద్యా ఒక్కటే 21 వచనాలు గల ఒక అధ్యాయంగల పుస్తకం. 2 యోహాను చూడడానికి ఎంతో చిన్న పుస్తకం, అయినప్పటికి దానిలోని సందేశం ఎంతో గొప్పది. ఆ సందేశం కేవలం సత్యానికి సంబంధించిన అంశం మీద చర్చించబడవలసివున్నది.

అమెరికా దేశంలోని న్యాయస్థానల్లో ముద్దాయిలు సత్యాన్ని తప్ప మరిఏది చెప్పమని ప్రమాణం చేయించబడతారు. ఈ రోజుల్లో సంఘాలు, బోధకులు కేవలం సత్యాన్నే బోధించాలని సత్యం తప్ప మరిదేన్ని బోధించకూడదని నిశ్చయించుకోవాలి. ప్రపంచంలోవున్న ఒక కీలకమైన సమస్య – ఈ సత్యమును గురించినదే – 2 యోహాను సందేశంలో సమస్యకు పరిష్కారం తెలియపర్చబడింది.

### ఒక సమస్య: సత్యాన్ని గురించి పట్టించుకోక పోవడం

క్రైస్తవ్యంలోని సత్యాన్ని ఎంతో ప్రాముఖ్యమైనదిగా దాన్ని ఎత్తి పట్టకపోవడమే ప్రస్తుతమున్న ధోరణిగా ఉంది.

**యితరుల మధ్య**

గతంలో మన పొరుగువారైన మతస్తులతో అనేక విషయాలు చర్చించడం ఎంతో సులువుగా ఉండేది; ఈ రోజున దానికి విరుద్ధంగా అనేక సంవత్సరాలుగా సిద్ధాంతం గురించి మాట్లాడం, చర్చించడం ఆయన మతశాఖలకు, గుంపులకు అంత పట్టింపులేకుండా పోయింది.[2] ఒకవేళ ఎవరైన సత్యాన్ని గురించి ఆలోచిస్తే వాళ్ళ వైఖరి ఎలా ఉందంటే, ఎవరి "సత్యం వారికి ఉంది అని." "నీ సత్యం నీకున్నది, నా సత్యం నాకున్నది, ఎవరి సత్యం వారికివున్నది! ఒకటే ప్రాముఖ్యమైన విషయం ఏమిటంటే, నీవు నీ సత్యం పట్ల సంతృప్తిగా ఉన్నావా?" పాశ్చాత్య ప్రపంచంలో అనేకులు అసలైన సత్యం అనేది అసలే లేదు అంటూ తిరస్కరిస్తున్నారు. (నీవు ఏదైతే అసలైన సత్యం కాదనుకుంటున్నావో ప్రజలందరు కూడ వాస్తవంగా అది సత్యం కాదని అనుకున్నారు అన్నట్లు కనిపిస్తుంది!)

**సంఘంలో**

ఈ రోజున సంఘంలో సహితం సత్యానికి సంబంధించిన ప్రాముఖ్యత మరియు దాని సిద్ధాంతాల గురించి ఎంతో తక్కువ అంచన వేయబడుతుంది. కొన్ని సంఘాలు ఆ సంఘ సభ్యులు అసలైన సంపూర్ణ సత్యం అంటూ అనే సత్యాన్ని ఒప్పుకోవడానికి ఎంతో అయిష్టపడుతున్నారు. ఎంతో మంది బోధకులు ఈ రోజు సంఘాల్లో "దయచేసి బైబిల్

అనుసరించడం లేదంటు ప్రజలను నిందించవద్దు. ఎందుచేతనంటే, ఎవరికి యిష్టమైన సత్యాన్ని వాళ్ళు అనుసరిస్తున్నారు. మనకు సత్యానికి సంబంధించిన సిద్ధాంతము మనకు మంచిది వారికివున్న సత్యానికి సంబంధించినది వారికి మంచిది" అని ఉపదేశిస్తుంటారు.

**బోధకుల మధ్య సహితము**

ఇలాంటి వాతవరణంలో, ఎంతోమంది బోధకులు సహితం "సంపూర్ణ సత్యాన్ని" బోధించుటకు యిష్టపడడం లేదు. వారు బైబిల్‌లోని బోధనలను అవతలి వారిని ఎవరిని కించపర్చకుండా ఉండే రీతిగా మలచుచున్నారు. బహుశ ఈ లోకంలో ఏకీభవించే బైబిల్ భాగాలను పొందుపర్చుకొని రక్షించబడడం అనగా ఎలా అంటు వారి పంథాలోనే బోధించడం జరుగుతుంది. ఈ క్రింద ఉదహరించబడిన రీతిగా:

> *యోహాను 8:24బి* – "నేను ఆయనని మీరు విశ్వసించనియెడల మీరు మీ పాపములోనేయుండి చనిపోవుదురని" వారితో చెప్పెను."
>
> *వారి వివరణ:* "... మీరు గనుక యేసు అనబడిన నామంగల వ్యక్తి గురించిన వేదాంతపరమైన వివరణను అంగీకరించనట్లయితే ఆయనే నిజమైన దేవుని అవతారమని ఆయన అంటుండగా దాన్ని మీరు గ్రహించినట్టయితే, అంగీకరించినట్టయితే మీరు మీ చెడు కార్యాల్లో మరణిస్తారు అని యేసు చెప్పింది అదేనని వారు బోధించినట్లుంటుంది."
>
> *లూకా 13:3* – "మీరు మారుమనస్సు పొందనియెడల మీరందరును అలాగే నశింతురు" అని యేసు చెప్పెను.
>
> *వారి వివరణ:* "... ఏ వ్యక్తి అయిన మారుమనస్సు పొందనట్టయితే అతడు వాక్యపరమైన భయంకర అపాయంలోకి దిగజారే అవకాశం ఉంది. బహుశ కొన్ని కొన్ని సందర్భాల్లో ఇది వర్తించక పోవచ్చు."
>
> *మార్కు 16:16* – "నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును; నమ్మని వానికి శిక్ష విధింపబడును."
>
> *వారి వివరణ:* "ఎవరైనా సరే కొంత నమ్మియుండి మరియు బాప్తిస్మము తీసుకున్నాడో వాడు అలావుండడానికి పరిస్థితిని ఏర్పరుచుకున్నందున రక్షించబడతాడు. అంటే అతని పరిస్థితి మరీ అధ్వానంగా మాత్రం లేదు. కాని ఎవడైతే నమ్మడో అతని గురించి అలంకార ప్రాయంగా మాట్లాడవలెనంటే అతడు శాపగ్రస్తుడగును – అతడు ఎందుకు నమ్మడంలేదో అనే దానికి సరియైన సాకుకు కారణం ఉన్నంతవరకు" అని.

ఈ బోధకులు క్రైస్తవుల వైఖరియైన ప్రేమ, కృప, మంచి కార్యాలు చేయడంలాంటి విషయాలను స్పష్టీకరిస్తున్నారు. ఏదేమైన వారు మాత్రం బోధించడంలో ఉన్న ప్రాముఖ్యతను మర్చిపోకూడదు. వారు సత్యాన్నే తప్పనిసరిగా బోధిస్తు తప్పును అబద్ధాన్ని త్రోసివేయాలి – అంటే వారు సత్యాన్నే అనగా సంపూర్ణ సత్యాన్నే వారు బోధించాలి సుమా!

## పరిష్కారం: 2 యోహానులోని సందేశం

సత్యం యొక్క ప్రాముఖ్యతను రెండవ యోహాను పత్రిక ప్రత్యేకముగా నొక్కి వక్కాణిస్తుంది. అపొస్తలుడు యిలా వ్రాస్తున్నాడు,

పెద్దనైన నేను, ఏర్పరచబడినదైన అమ్మగారికిని ఆమె పిల్లలకును శుభమని చెప్పి వ్రాయునది, నేనును, నేను మాత్రమే గాక సత్యము ఎరిగిన వారందరును, మనలో నిలుచుచు మనతో ఎల్లప్పుడు ఉండు సత్యమునుబట్టి మిమ్మును నిజముగా ప్రేమించుచున్నాము. సత్యప్రేమలు మనయందుండగా తండ్రియైన దేవుని యొద్దనుండియు, తండ్రియొక్క కుమారుడగు యేసుక్రీస్తునొద్దనుండియు కృపయు కనికరమును సమాధానమును మనకు తోడగును.

తండ్రివలన మనము ఆజ్ఞను పొందినప్రకారము నీ పిల్లలలో కొందరు సత్యమును అనుసరించి నడుచుచుండుట కనుగొని బహుగా సంతోషించుచున్నాను. కాగా అమ్మా, క్రొత్త ఆజ్ఞ నీకు వ్రాసినట్టు కాదు గాని మొదటనుండి మనకు కలిగిన ఆజ్ఞనే వ్రాయుచు, మనము ఒకరి నొకరము ప్రేమింపవలెనని నిన్ను వేడుకొనుచున్నాను. మనమాయన ఆజ్ఞలప్రకారము నడుచుటయే ప్రేమ; మీరు మొదటనుండి వినిన ప్రకారము ప్రేమలో నడుచుకొనవలెను అనునదియే ఆ ఆజ్ఞ. యేసుక్రీస్తు శరీరధారియై వచ్చెనని యొప్పుకొనని వంచకులు అనేకులు లోకములో బయలుదేరి యున్నారు. అట్టివాడే వంచకుడును క్రీస్తు విరోధియునై యున్నాడు. మేము మీ మధ్యను నెరవేర్చిన కార్యములను చెడగొట్టుకొనక మీరు పూర్ణ ఫలము పొందునట్లు జాగ్రత్తగా చూచుకొనుడి. క్రీస్తు బోధయందు నిలిచియుండక దానిని విడిచి ముందునకుసాగు ప్రతివాడును దేవుని అంగీకరింపనివాడు; ఆ బోధయందు నిలిచియుండువాడు తండ్రిని కుమారుని అంగీకరించువాడు. ఎవడైనను ఈ బోధను తేక మీ యొద్దకు వచ్చినయెడల వానిని మీ యింట చేర్చుకొనవద్దు; శుభమని వానితో చెప్పను వద్దు. శుభమని వారితో చెప్పువాడు వాని దుష్టక్రియలలో పాలివాడగును.

అనేక సంగతులు మీకు వ్రాయవలసియుండియు సిరాతోను కాగితముతోను వ్రాయ మనస్సులేక మీ సంతోషము పరిపూర్ణమవునట్లు మిమ్మును కలిసికొని ముఖాముఖిగా మాటలాడ నిరీక్షించుచున్నాను. ఏర్పరచబడిన నీ సహోదరి పిల్లలు నీకు వందనములు చెప్పుచున్నారు.

మూడు మాటలు ఈ పత్రికలో ప్రత్యేకతను సంతరించుకొన్నాయి. (1) "సత్యం" అనే మాట మొదటి నాలుగు వచనాల్లోనే ఐదుసార్లు కనిపిస్తుంది. (2) "ఆజ్ఞలు" అనే మాట 4 నుండి 6 వచనాల్లో నాలుగుసార్లు కనబడుతుంది. (3) "బోధ" అనే పదం (సిద్ధాంతం; KJV) 9, 10 వచనాల్లో మూడు సార్లు కనబడుతుంది. కాబట్టి మొత్తం చూచినట్టయితే, "సత్యం," "ఆజ్ఞ," "బోధించుట" అనే పదాలు మొత్తం కలిపి పన్నెండు సార్లు వీటి భావం గురించి వ్యక్తం చేయబడటం చూస్తున్నాము. ఈ మూడు పదాలు అసలైన క్రమమైన బోధ అనగా ఏంటో దాన్ని గురించి ప్రత్యేకంగా నొక్కి చెబుతున్నాయి. క్రైస్తవుల ముఖ్యమైన గమ్యాలను కనుగొనేలా ఈ పత్రిక వారికి ఒక సవాలు విసరుతున్నది.

## సత్యంలో నడవడానికొక సవాలు

ఈ పత్రిక ప్రారంభంలో చేయబడిన అభినందనమును బట్టి చూచినట్టయితే అది "ఒక పెద్ద" చేత వ్రాయబడినది. బహుశా యిది అపొస్తలుడైన యోహానుకు వర్తిస్తుందని చెప్పవచ్చు. ఈ విధంగా అతడు ప్రత్యేకించి వ్రాయడంలో, అతడు తనకున్న వయస్సు దానికి సంబంధించిన అధికారాన్ని కనబరచుకొన్నట్లున్నది. ఈ ఉత్తరము సంబోధించబడింది. "ఏర్పరచుకొనబడిన అమ్మగారికి మరియు ఆమె పిల్లలకు" అని యున్నది (2 యోహాను 1). ఇది ఒక సామాన్యమైన క్రైస్తవ స్త్రీ మరియు ఆమె పిల్లలను సూచిస్తుండగా, ఆమె "ఎంపిక

చేయబడిన స్త్రీ" అనగా అది సంఘానికి సూచన మరియు "ఆమె పిల్లలు" అనగా వారు సంఘ సభ్యులు అని చెప్పవచ్చు.[3] యిక్కడ "ఏర్పరచుకొనబడిన స్త్రీ" ఒకవేళ ఒక వ్యక్తి అయినా అయుండవచ్చు లేదా సంఘమైన అయుండవచ్చు. ఈ పత్రిక బోధ మాత్రం అదే విధంగా ఉంటుంది. ఇక్కడ ఒక ప్రాముఖ్యమైన విషయమేమంటే ఈ సందేశాన్ని పొందేవారు సత్యానికి సంబంధ బాంధవ్యంగలవారై యుంటారు.

వారి గురించి, సత్యాన్ని గురించి యోహాను ఏమి చెబుతున్నాడో గమనిద్దాం: (1) యోహాను వారిని "సత్యప్రేమలయందు" [అసలైన] "సత్యంలో" ప్రేమించాడు (1 వచనం). (2) సత్యం తెలిసిన యితరులు కూడ వారిని ప్రేమించారు (1 వచనం). తండ్రినుండియు, కుమారునినుండియు "సత్య ప్రేమలయందు" యోహాను వారికి శుభములు తెలుపుతున్నాడు (3 వచనం). (4) ఏర్పరచుకొనబడిన అమ్మగారి యొక్క కొందరు పిల్లలు "సత్యంలో నడుస్తున్నారని" యోహాను ఎంతో ఆనందపరవశుడవుచున్నాడు (4 వచనం),[4] ఈ మాటల్లో కొందరు మాత్రం అనుసరించడం లేదనే విషయం బైటపడుతుంది.

"సత్యంలో నడుచుట" అంటే అర్థమేమిటి? తాను "సత్యమైయున్నానని" యేసు చెప్పియున్నాడు (యోహాను 14:6). కాని యిక్కడ "సత్యము" అని ప్రస్తావించబడింది, యేసు యొక్క బోధలు మరియు ఆయన ద్వారా పంపబడిన ప్రేరేపించబడిన మనుష్యులు బోధించిన బోధలు. తన శిష్యుల విషయం, యేసు తండ్రికి ప్రార్థన చేసినాడు, "సత్యమందు వారిని ప్రతిష్ఠ చేయుము; నీ వాక్యమే సత్యము" (యోహాను 17:17). "సత్యములో నడవడం" అనగా దేవుని వాక్యాన్ని అనుసరించడమే. "సత్యములో నడవడం" దేవుని వాక్యమును లేక సత్యమును తెలుసుకొనుటకంటె అధికం; దాని ద్వారా జీవించడం, విధేయత చూపడం, దాని నడిపింపు ద్వారా ఆరాధించడం అని అర్థం.

సత్యమందు నడచుటలో ఎంత ప్రాముఖ్యతయున్నదో మనం అర్థం చేసుకొనవలసియున్నది. దేనికొరకు నీవు నిరీక్షించి, ఉద్దేశించుచున్నావు? నీ కుటుంబం కోసం నీవేమి కోరుకుంటున్నావు? సంఘంలోని నీ తోటి సహోదరులు, సహోదరీల పట్ల నీ ఆశ ఏమిటి? నీవు మరియు వారు కూడ "సత్యమును అనుసరించి నడవడం" సమంజసం కాదా? *సత్యము అనుసరించి నడవడం మన గురియైయుండాలి సుమా!* మనం "సత్యములో నడుస్తూ," మన ప్రియులు కూడ "సత్యము అనుసరించి నడుస్తూ," మన తోటి క్రైస్తవులు కూడ "సత్యము అనుసరించి నడుస్తూ" ఉంటే మనము కూడ యోహాను వలె "బహుగా సంతోషించడానికి" తగు కారణం కలిగియుండగలము (2 యోహాను 4).

## ఆజ్ఞలు పాటించడానికై సవాలు

ఏర్పరచబడినదైన అమ్మగారు ఆమె పిల్లలను కనుగొన్నందుకు మరియు వారు "సత్యమును అనుసరించి నడవడం" యోహానుకు ఎక్కడలేని ఆనందం చేకూర్చింది. అందుచేత తానెవరికి ఈ ఉత్తరం రాస్తున్నాడో వారికి ఒక మనవి చేస్తున్నాడు:

> కాగా అమ్మా, క్రొత్త ఆజ్ఞ నీకు వ్రాసినట్టు కాదు గాని మొదటనుండి మనకు కలిగిన ఆజ్ఞనే వ్రాయుచు, మనము ఒకరి నొకరము ప్రేమింపవలెనని నిన్ను వేడుకొనుచున్నాను (2 యోహాను 5).

యోహాను తన పాఠకులను ఉద్దేశిస్తూ, వారు ఒకరినొకరు ప్రేమించుకొనుట అనే ఆజ్ఞను

తప్పక పాటించవలెనని ఎంతగానో అర్థించాడు. యిదేమి క్రొత్త కానే కాదు, ఎందుచేతనంటే యేసు తానే మనకిచ్చిన ఆజ్ఞయైయున్నది కాబట్టి (యోహాను 13:34, 35). ఈ సహోదరులు ఎప్పుడైతే క్రైస్తవులుగా మారినారో అప్పటినుండే దీని యొక్క ప్రాధాన్యతను గురించిన బోధలు విన్నారు.

ఒకరినొకరు ప్రేమించుటలోవున్న ఆవశ్యకతను నొక్కి వక్కాణించడానికి తన ఉత్తరంలో మంచి హేతువును వాడుతున్నాడు:

> మనమాయన ఆజ్ఞలప్రకారము నడుచుటయే ప్రేమ; మీరు మొదటనుండి వినిన ప్రకారము ప్రేమలో నడుచుకొనవలెను అనునదియే ఆ ఆజ్ఞ (2 యోహాను 6)..

అసలు "ప్రేమ" అంటే ఏమిటి? అని గనుక యోహానును మనం అడిగినట్టయితే, అతనిలా జవాబిస్తాడు, "ఆజ్ఞలను పాటించుటయే" అని. అప్పుడు మనం "అసలు ఆజ్ఞ అంటే ఏమిటి?" అని అతన్నడగుతాం. అప్పుడతడు "ఒకరినొరు ప్రేమించుటయే" అని ఉత్తరమిస్తాడు. యోహాను చుట్టుతిరిగి వాదించుటకు కారణం ఏమంటే, ఒకర్నొకరు ప్రేమించుకొనుటలో ఉన్న ప్రాముఖ్యతను అందరికి తెల్పవలెనని మాత్రమే.

ఇక్కడ ఒకరినొకరు ప్రేమించుకొనుట అనే గొప్ప ఆజ్ఞను గురించి యోహాను ప్రస్తావించిన విధానాన్ని బట్టి అనేకులు అభినందించడం జరిగింది. అయితే, కొందరు, ఒకర్నొకరు ప్రేమించుకొనుట అన్న సంగతి అనుకున్నంత గొప్ప విషయంమేమి కాదు అంటారు. మనందరం వాస్తవంగా ఒకరినొకరం ప్రేమించుకొనేంతవరకు, ప్రేమ గురించి ఎన్నెన్ని సిద్ధాంతాలు గుప్పించినా, లేదా యితరులు ఎన్నెన్ని బోధలు చేస్తూ ఎంతో గొప్ప నమ్మికయుంచినా అంతా కేవలం వృథా మాత్రమే సుమా! ఒకర్నొకరు ప్రేమించుకొనుట అనేదెంతో ప్రాముఖ్యమైన విషయం, కాని ప్రేమించుట అనే ఆజ్ఞ ఒక్కటే సరి పోతుందా?

మనం ఒకర్నొకరం ప్రేమించుకొనుట అనే ఆజ్ఞకంటె యింకా అనేక ఆజ్ఞలను 6వ వచనం మనకు సలహాగా అందిస్తుంది. ఎందుచేతనంటే, మనం "ఆయన *ఆజ్ఞల* ప్రకారం నడవాలి" కాబట్టి యిది బహుళార్థంగా మనం భావించాలి – (నొక్కి చెప్పింది నాది). "ఒకరినొకరు ప్రేమించుకొనుడి" అనేది ఒక ఆజ్ఞ; మనం విధేయత చూపవలసిన ఆజ్ఞలు యింకావున్నాయి. తరువాత వచనము "మోసగాళ్ళు" "అంత్య క్రీస్తు"[5] గురించి మాట్లాడుతుంది. కొందరు అబద్ధ బోధకులు ఉన్నారు, వారి విషయమై క్రైస్తవులు ఎంతో జాగ్రత్తగా ఉండాలి. వాస్తవానికి, ఒకరినొకరు ప్రేమించుకొనుట అనునది కేవలం క్రైస్తవులకు మాత్రమే సరిపోదు. ఇక్కడ అతి ప్రాముఖ్యమైన ఆజ్ఞ ఒకరినొకరు ప్రేమించుకొనుట అనే సిద్ధాంతానికి పరిమితియై ఉన్నది: ఏదైనా తప్పు సిద్ధాంతాలను బోధించడం లేదా అబద్ధ బోధకులను చేర్చుకోవడం అనేది ఇతరుల పట్ల మన ప్రేమలేనితనాన్ని చూపుచూ వారి ఆత్మలను నిత్య ప్రమాదానికి గురిచేసినట్లే అవుతుంది.

కాబట్టి, జీవితంలో క్రైస్తవుల గమ్యం ఏమిటి అనే దానిని గురించి ఏమి చెప్పామో దానికి కొంత కలుపవలసినది ఉన్నది: ఆజ్ఞలను గైకొనుచు సత్యమందు నడుచుటయే క్రైస్తవుని ఉద్దేశమై ఉండాలి.[6]

ఏ ఆజ్ఞలు? ఒకర్నొకరు ప్రేమించుకొనవలెనను ఆజ్ఞకు విధేయులమైయుండవలెనని అందరికి తెలిసిన విషయమే. దానికితోడు, ఈ రోజు మనకు వర్తిస్తున్న దేవుని ఆజ్ఞలను

తూచతప్పక ఆచరించడానికి మనం కట్టుబడియుండాలి. మన జీవితంలో మనకు అనేక ఉద్దేశాలు ఉండి ఉంటాయి, అయినప్పటికి మన ఉద్దేశం, మన లక్ష్యం ఆజ్ఞలు పాటించడమే, దేవుని చిత్తాన్ని నెరవేర్చడమే!

## క్రీస్తు బోధయందును, సిద్ధాంతమందును నిలిచియుండుటకై సవాలు

> యేసు క్రీస్తు శరీరధారియై వచ్చెనని యొప్పుకొనని వంచకులు
> అనేకులు లోకములో బయలుదేరి యున్నారు.
> అట్టివాడే వంచకుడును క్రీస్తువిరోధియునైయున్నాడు (2 యోహాను 7).

వారు ఆజ్ఞలు పాటించాలి అంటూ యోహాను ఈ సహోదరులను అర్థించడమెందుకు? ఎందుచేతనంటే, "అనేకులైన వంచకులు లోకములో బయలుదేరియున్నారు" (2 యోహాను 7ఎ). వాళ్ళేమి బోధిస్తున్నారు? యేసుక్రీస్తు శరీరధారి కాలేదని బోధిస్తున్నారు? (2 యోహాను 7బి).[7]

యోహాను యొక్క మరో హెచ్చరిక ఏమంటే, వారు గనుక ఈ వంచకుల, అబద్ధ బోధకుల విషయమై బహు జాగ్రత్తగా వ్యవహరించనట్లయితే వారు కష్టపడి సంపాదించుకున్న బహుమానాన్ని కోల్పోతారు అని (2 యోహాను 8). ఈ క్రైస్తవులు ప్రభువుని ఎంతో నమ్మకంతో సేవించారు. వారు బహుశ అనేక శ్రమలు ఎదుర్కొన్నా క్రీస్తు పక్ష్యంగా ఎంతో నిజాయితీగా నిల్చినారు. అలాంటప్పుడు యిప్పుడు వారు గనుక ఈ అబద్ధ బోధకులవలన దారి మళ్లించబడి నారంటే వారి నమ్మకత్వానికి, నిజాయితీకి దొరికే బహుమానాన్ని కోల్పోతారు. యింకొక మాటలో చెప్పాలంటే, వారు నశించిపోతారు.

ఇలా మోసపరచబడకుండయుండాలంటే వారేమి చేయాలి? క్రీస్తు యొక్క బోధలలో నిలిచి ఉండకపోవడమనేది ఎంత భయంకరమైన విషయమో అర్థం చేసుకోవాలి. క్రీస్తు బోధయందు నిలిచియుండడం ఎంత ప్రాముఖ్యమైనది అన్నదానికై రెండు వాస్తవాలు ప్రతిపాదించబడినవి.

### దేవునితో మన బాంధవ్యాన్ని మనం ఎంతో జాగ్రత్తగా కాపాడుకోవాలి (2 యోహాను 9)

క్రీస్తు బోధలో మనం నిలిచియుండుట చాలా జాగ్రత్తగా గమనించదగిన విషయం. ఎందుకంటే అది దేవునితో మన బాంధవ్యాన్ని పెంపార చేస్తుంది కాబట్టి. యోహాను యిలా అన్నాడు, "క్రీస్తు బోధయందు నిలిచియుండక దానిని విడిచి ముందునకుసాగు[8] ప్రతివాడును దేవుని అంగీకరింపనివాడు; ఆ బోధయందు నిలిచియుండువాడు తండ్రిని కుమారుని అంగీకరించువాడు" (2 యోహాను 9).[9] "క్రీస్తు బోధలో" నిలిచియుండడం ఎంత ప్రాముఖ్యమైనదంటే, ఎవడైతే నిలిచియుండడో వారిలో దేవుడు లేడు – దేవునితో సహవాసం కూడ లేదు అని గ్రహించాలి.

మనం నిలిచియుండవలసిన "క్రీస్తు బోధ" ఏమిటి? కొందరేమని ఆలోచిస్తారంటే క్రీస్తును గూర్చి సరైన అవగాహనతో నమ్మిక యుంచడమేనంటారు: ఆయనే దేవుని కుమారుడని – దేవుని అవతారమని, వాక్యం శరీరధారి ఆయెను, అటు మానవుడు మరియు అదే సమయంలో[10] దేవుడు, ఏదేలావున్న, దీన్ని "క్రీస్తు బోధ," క్రీస్తును గూర్చిన అనేక సత్యాలను కలిగియుంటుంది, అంతేగాక ఆయన బోధలన్నిటితో ముడిపడియున్నది. వాస్తవానికి

యోహాను చెప్పేదేమనగా, క్రీస్తునుండి వచ్చిన సమస్త సత్యము ఆయన శిష్యుల ద్వారా ఆది సంఘానికి అందిన సత్యము.[11] యింకోవిధంగా చెప్పాలంటే, క్రొత్త నిబంధన క్రైస్తవ మతానికి కావలసిన అన్ని ప్రాముఖ్య హంగులన్ని "క్రీస్తు బోధలో" సంక్షిప్తమైయున్నాయి. కాబట్టి మనం గనుక క్రీస్తు బోధయందు నిలిచియుండనట్లయితే, మనం దేవునితో సహవాసం కోల్పోతాం.

**అబద్ధ బోధకులను మనం ప్రోత్సహించరాదు**

"క్రీస్తు బోధయందు" నిలిచియుండుట అనేదానిగూర్చిన రెండవ ప్రాముఖ్యమైన విషయమేమంటే, మనం అబద్ధ బోధకులను ప్రోత్సహించకుండయుండుట,

> ఎవడైనను ఈ బోధను తేక మీ యొద్దకు వచ్చినయెడల వానిని మీ యింట చేర్చుకొనవద్దు; శుభమని వానితో చెప్పను వద్దు. శుభమని వానితో చెప్పువాడు వాని దుష్టక్రియలలో పాలివాడగును (2 యోహాను 10, 11).

ఆ రోజుల్లో ఉన్న *బోధ.* యోహాను యొక్క పాఠకులు ఈ బోధను తమకెలా అన్వయించుకున్నారు? ఆది సంఘంలో, సువార్తికులను స్థానిక సంఘాలు సేవార్థమై బైటకు పంపేవారు. వారు ఒక సంఘంనుండి మరో సంఘానికి ప్రయాణం చేసేవారు. అపొస్తలుల సందేశాన్ని చేరవేశేవారు. ఆ విధంగా ఒక స్థలంనుండి మరో స్థలమునకు వెళ్ళునప్పుడు సహోదరులవద్ద బసచేసేవారు. వారిని చేర్చుకొనేవారు, వారికి మంచి అతిథ్యమిచ్చి మరలా వారి దారిన వారు వెళ్ళునప్పుడు వారికి మార్గ మధ్యలో అవసరమైన డబ్బు వారి యితర అవసరతలు సమకూర్చేవారు. యోహాను యొక్క ఈ మూడవ పత్రికలో యోహాను గారు యిలాంటి నమ్మకమైన క్రైస్తవులను ఎంతో ప్రోత్సహిస్తూ సువార్తికులకు సహకరించుటలో మంచి ఆసక్తి తప్పక కనబర్చవలెనని చెబుతున్నాడు. ఈ విధంగా ఈ సహోదరులు సువార్తికులకు సహకరించి చేయూత యివ్వడం ద్వారా వారు వారి సహ పనివారిగా నిలిచిపోతారని స్పష్టం చేశాడు (3 యోహాను 8).

ఈ నమ్మకమైన క్రీస్తు బోధకులు ఎంతో శ్రేష్ఠమైన బోధలు చేస్తూ వెళుతుంటే యిదే అదునుగా అబద్ధ బోధకులు కూడ ఎంతో మర్మంగా గృహాల్లో సంఘాల్లో ప్రవేశించడానికి అలవాటు పడినారు. వాస్తవానికి ఈ తప్పుడు బోధకులు తాము అబద్ధ బోధకలము అని మాత్రం ప్రచారం చేసుకోవడం లేదు సుమా. అదంతా ఎందుకు? వారు తాము తప్పుడు బోధకులము అంటూ వారికే కూడ తెలియదు. ఏదిఏమైన వారు వాస్తవంగా అబద్ధ బోధకులు లేక "మోసగాళ్ళు"; వారు యేసు ప్రభువు శరీరధారిగా వచ్చాడు అంటే ఒప్పుకోనే ఒప్పుకోరు (2 యోహాను 7). ఈ అబద్ధ బోధకులు కూడ తమను క్రైస్తవులు, సంఘాలు పోషించాలంటూ, అంటే సత్యాన్ని బోధించినవారికి చేసినట్టు తమకు కూడ చేయాలని కోరుకుంటున్నారు.

ఫలితంగా, యోహాను సందేశం ఏమనగా, "దయచేసి ఈలాంటి వ్యక్తులకు అతిథ్యమివ్వవద్దని సుమా! అలాంటి వ్యక్తిని మీ ఇళ్ళల్లోకి రానివ్వవద్దు, ఉండనివ్వ వద్దు అని!" "వారెదురైతే వారికి శుభములు చెప్పవద్దు"[12] అంటే అబద్ధ బోధకులు చేసే బోధలనుగాని వారినిగాని ఏవిధంగా ప్రోత్సహించవద్దు సుమా! యోహాను గనుక ఈ ఉత్తరాన్ని ఒక సంఘానికి గనుక వ్రాసియున్నట్టయితే, ఈ సందేశం ఆ సంఘానికి కూడ వర్తిస్తుంది ఎలా అంటే: అలాంటి వ్యక్తులను బోధకులుగా సంఘాల్లోకి రానివ్వవద్దు మరియు సంఘాలు వారిని పోషించవద్దు, ప్రోత్సహించవద్దు.

ఎందువల్ల? ఎందువలనంటే, ఈలాంటి బోధకులను ప్రోత్సహించిన వ్యక్తి ఎవరైనా సరే అటువంటివాడు "వాడు వాని దుష్టక్రియలలో పాలివాడగును" (2 యోహాను 11). ఆత్మలు నశించడానికి ఈ అబద్ధ బోధకులు కారణంగా ఉన్నారు; మనం గనుక అతని పనిలో సహకరించినట్టయితే నశించిపోతున్నవారికి మనం నష్టం చేసినట్లే మనం దానికి కారణమయినట్లే. యిది ఎంత దుఃఖకరమైన విషయం. ఆ రాబోవు తీర్పు దినాన కొందరిలా అనడం వింటాం, "నేను నశించి పోయానంటే కేవలం నీవే, నీవు అబద్ధ బోధకుని ప్రోత్సహించావు, నేను అతన్ని నమ్మినాను నా ఆత్మ నశించింది నీవలనే అంటూ మన వైపే వేలెత్తి చూపుతారు సుమా"!

*ఈ రోజుల్లోవున్న బోధ.* ఈ బోధను ఈ రోజుల్లో మనం ఎలా అన్వయింపజేయాలి? అంటే ఎవరైనా మనకు ఎదురు పడితే "హలో" అని చెప్పవద్దని కాదు, అంటే అతడు తప్పుడు సిద్ధాంతాల బోధకుడు అని తెలిసియున్నప్పటికి అలాంటి వానికి గిన్నెడు చల్లనీళ్ళు యివ్వకుండవుండమని మనలను అడ్డుకోవడం లేదు. యిలాంటి అబద్ధ బోధ, అబద్ధ సిద్ధాంతాలు బోధించే వ్యక్తిని కలసి అతనికి మనం "దేవుని మార్గము మరి పూర్తిగా అతనికి విశదపరచుట" మానుకోవాలని కాదు (అపొస్తలుల కార్యములు 18:26).

యోహాను బోధను మనం గనుక సూక్ష్మంగా గ్రహించగల్గినట్లయితే, మనం తెలుసుకునేదేమనగా ఎవరైతే సత్యాన్ని బోధిస్తారో అలాంటివారినే మనం మన సంఘాల్లోకి రానివ్వాలి. వారి బోధలనే మనం వినాలి, వారు చెప్పే పాఠాలనే మనం నేర్చుకోవాలి అంతేగాక ఆ బోధ వ్యక్తిగతంగా మన హృదయాలకు హత్తుకోవాలి.

ఎవరైనా అబద్ధ బోధలు చేస్తుంటే వారిని నేను అసలే ప్రోత్సహించను. ఎవరైనా క్రొత్త క్రొత్త మతశాఖల గురించిన తలంపులు, అచ్చు పత్రికలు అందిస్తు నావద్దుకు వస్తే వారితో నేను వ్యక్తిగతంగా మాట్లాడతాను. ఒకవేళ అతడు దప్పికొనివుంటే త్రాగడానికి నీళ్ళిస్తాను. ఒకవేళ అతన్ని మార్చగలనేమోనంటు ఆలోచిస్తాను, అతనికి కొంత బోధించడానికి ప్రయత్నిస్తాను. అంతేగాని అతడిచ్చిన పుస్తకాలకు నేనేమి డబ్బు యివ్వను, లేదా అతడు చేస్తున్నవాటికి డొనేషన్ కూడ యివ్వను. అదే విధంగా ప్రతి క్రైస్తవుడు ఈలాంటి తప్పుడు సిద్ధాంతాల వ్యక్తులను ప్రోత్సహించనే ప్రోత్సహించకూడదు.

**మనం ఈ సమస్య పరిష్కారంలో ఒక భాగంగా ఉండాలి**

10 మరియు 11 వచనాల్లో యోహాను మాటలు క్రైస్తవ జీవితంపై కలిగిస్తున్న భయంకరమైన బెదిరింపులకు పరిష్కారాన్ని తెలియజేస్తున్నాయి. అబద్ధ బోధలవల్ల కలిగే అపాయం. ఈ అబద్ధ బోధ ఎంతో అపాయకరమైనది. అందుకే ఈ విషయమును గురించి క్రొత్త నిబంధన మనల్ని మరిమరీ హెచ్చరిక చేయుచున్నది.[13] పరిష్కారం రెట్టింపు (1) క్రీస్తు బోధయందు మనం నిలకడగా యుండవలెనని, మరియు (2) అబద్ధ బోధకులను మనం ఏవిధంగా ప్రోత్సాహం గాని సహకారం గాని అందించడం లేదన్న సంగతి నిఖరం చేసుకోవలెను. *క్రైస్తవులముగా మన ఉద్దేశమేమంటే, క్రీస్తు యొక్క ఆజ్ఞలకు విధేయులమై ఆయన బోధలయందు నిలిచియుండవలెను.*

## ముగింపు

సత్యాన్ని ప్రకటించడం వరకే కేవలం క్రైస్తవ్యం యొక్క కర్తవ్యం కాదు. మనం ఏది బోధిస్తున్నామో దాన్ని అనుసరించి జీవించాలి; క్రైస్తవ లక్షణాలను అలవరచుకోవాలి; ప్రార్థన ద్వారా అనుదినం దేవునితో నడుచుట అలవరచుకోవాలి, బైబిలు పఠనం, ఆరాధన; మరియు మనం పొరుగువారిని ప్రేమించుట, మరియు మనకు అవకాశం దొరికినప్పుడు సాధ్యమైనంతవరకు మంచిని చేయడం (గలతీయులకు 6:10). బైబిలు నిండా అనేక హెచ్చరికలున్నాయి, అదేమంటే దేవుని వాక్యం ఏమని బోధిస్తున్నదో అది చేయకుండ;[14] వాక్యమంటే నాకు బాగా తెలుసు వాక్యాన్ని నేను నమ్ముచున్నాను అనే వాళ్ళకు అదే హెచ్చరికే. మత సంబంధమైన ఆచార వ్యవహారాలు కొనసాగిస్తు దేవునికి యేవేవో మొక్కుబళ్ళు చేస్తూ లేనిపోని భక్తిని కొనసాగిస్తు మరో వంక తన చుట్టూవున్న వారిని హీనాతిహీనంగ చేస్తున్న వారిని మరి మరీ బైబిలు ఖండిస్తుంది.[15]

సత్యాన్నంతా బోధించినా అదేమంత ప్రాముఖ్యమైంది కాదు, అసలైన సత్యమే ప్రాముఖ్యమైనది సుమా! ఇంకా మరి కొందరైతే కృప, ప్రేమ అనే అంశాలపై బోధించడం మాని దానికి బదులు ఏవేవో క్రొత్త క్రొత్త సిద్ధాంతాలు వల్లిద్దాం అంటూ తప్పుదోవలో నడుస్తున్నారు. వారు ఏమంటున్నారంటే, మనం సిద్ధాంతాల మీదనైనా ప్రసంగించాలి లేదా క్రైస్తవ జీవితం అనే అంశం మీదనైనా ప్రసంగించాలి అంటారు. వాళ్ళ ధోరణి ఎలావున్నదంటే, అటు సిద్ధాంతం మీదనైనా, క్రైస్తవ జీవితం అనే అంశంగాని ఏదో ఒకటి ఎన్నుకోవాలి అంతేగాని రెండింటి మీద బోధన చేయాలంటే కుదరనే కుదరదు అంటారు. ఎందుకంటే క్రైస్తవ్యంలో "యిది లేక అది" అనే ధోరణిలేనే లేదు. అటువంటి పరిస్థితి లేదు; మనం రెండూ చేయగలం సుమా! మనం సిద్ధాంతపరమైన సత్యాలను గురించి బోధించగలం, బోధించాలి కూడ, అంతేగాక క్రైస్తవ జీవితం ప్రేమగల జీవితాల గురించి, పరిశుద్ధ జీవితాల గురించి జీవించ బద్ధులమైయున్నారనియు బోధించవచ్చు. మన బోధనా అంశాలను యోహానుగారే నిర్ణయించడంలో మనకు సహాయం చేయవలెనని కోరుకోవాలి. అతడేమన్నాడంటే, "సత్యప్రేమలు … కృపయు కనికరమును సమాధానమును మనకు తోడగును" (2 యోహాను 3). సత్యము మరియు ప్రేమ ఈ రెండూ ప్రాముఖ్యమైనవే! రిచర్డ్ పెక్‌టాల్ యిలా వ్రాస్తున్నాడు,

> కొన్నిసార్లు మనం మన గురిని తప్పిపోవడం సహజంగా జరుగుతుంది. సత్యం అనేదాన్ని గురించి మనం ఎంతగానో గొప్ప విధానంలో మాట్లాడతాం. యిలా మాట్లాడుతూ మనం ప్రేమలేనివారంగా, మొరటుగా, మూర్ఖంగా ప్రవర్తిస్తూ, తగ్గింపులేని స్వభావంతో జీవిస్తూ ప్రభువునొద్దనుండి ప్రజల్ని తోలివేసినంత పని చేస్తున్నారు. యిలా మనవైఖరి ప్రేమపట్ల, క్షమాపణ గుణంపట్ల, వ్యక్తులను అంగీకరించుట అనేవాటిమీద లగ్నం చేసి చివరకు అసలైన సత్యం నిమిత్తం నిలువకుండ ఉండే స్థితికి దిగజారిపోతున్నాం. కాబట్టి మనం ఈ విధానాన్ని అనుసరించకుండ ప్రేమతో సత్యాన్ని అలవరించుకోవాలి సుమా.[16]

మనం సత్యమును ప్రకటించుట, బోధించుట ఎంత ప్రాముఖ్యం? ఆధునిక చట్ట రీత్యా ఎవరైనా "సత్యాన్ని, సమస్త సత్యాన్ని, మరియు సత్యాన్ని మాత్రమే చెప్పనట్టయితే" అతడు తప్పుడు ప్రమాణం చేసినవానిగా భయంకర నేరం చేసినవానిగా పరిగణింపబడతాడు. మనం మతపరమైన తప్పుడు ప్రమాణం చేస్తున్నామేమో జాగ్రత్తగా గమనించాలి; మనం "సత్యం

తప్ప మరేం చెప్పకూడదు సుమా."

---

సూచనలు

[1]గ్రీకు బైబిల్లో 3 యోహాను అతి చిన్న పుస్తకం, 2 యోహాను కంటె ఒక లైన్ చిన్నది (Henry Clarence Thiessen, *Introduction to the New Testament* [Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1943], 313.) [2]ఇక్కడ "సిద్ధాంతం" అనే మాట ఎందుకు ఆవిధంగా వాడబడిందంటే కొన్ని అంశాల పైన సంఘం, రక్షణ ప్రణాళికను వివరించడానికి, ఆరాధను గురించి వివరించడానికి అని గ్రహించవలెను. క్రొత్త నిబంధనలోని "సిద్ధాంతం" అనేది "బోధ" అని చెప్పడానికి, యిక ఈ బోధలు మరికొన్ని అంశాలైన క్రైస్తవ జీవితము, వివాహము, గృహము లేదా యింకా ఏదైనా సరే. [3]"ఏర్పర్చబడిన స్త్రీ" ఒక వ్యక్తి అని చెప్పినవారిలో Guy N. Woods ఒకరు, *A Commentary on the New Testament Epistles of Peter, John, and Jude* (Nashville: Gospel Advocate Co., 1983), 338-39. ఆది స్థానిక సంఘమును సూచిస్తుందని చెప్పినవారిలో Thomas F. Johnson కూడ చేర్చబడియున్నారు, *1, 2, and 3 John,* New International Biblical Commentary (Peabody, Mass.: Hendrickson Publishers, 1993), 147. and J. W. Roberts, *The Letters of John,* The Living Word Commentary (Austin, Tex.: R. B. Sweet Co., 1968), 150. "ఏర్పర్చబడిన స్త్రీ" స్థానిక సంఘమైనయెడల ముగింపు శుభ వచనాలు (13 వచనం) మరో స్థానిక సంఘంనుండి చెప్పినవి. [4]3 యోహాను 3ను గాయు అనేవాడు "సత్యముతో నడుస్తున్నాడు" అన్న మాటతో పోల్చి చూడు. [5]"అంత్య క్రీస్తు" అనగా "క్రీస్తు విరోధి" అని అర్థం. క్రొత్త నిబంధనలో ఐదుసార్లు కనిపిస్తుంది (1 యోహాను 2:18 [రెండు సార్లు, అందులో ఒకసారి బహువచన రూపంలో కనిపిస్తుంది], 22; 4:3; 2 యోహాను 7). "క్రీస్తును వ్యతిరేకించువాడు, విరోధి ప్రతిస్పర్థి" అని అర్థం. (Noel Merideth, "False Teachers and How to Deal with Them," *Denton Lectures* [1987], 267.) [6]"ఆజ్ఞలను గైకొనుట" యొక్క ప్రాముఖ్యత యీ వచనాలలో నొక్కి చెప్పబడింది, మత్తయి 7:21; యోహాను 14:15, 21; 15:10; 1 యోహాను 2:4, 5; 3:22. [7]ఈ అబద్ధ బోధ కూడ 1 యోహాను 2:18, 22 భాగంలో చెప్పబడింది. ఇక్కడ తెలుస్తున్న వాస్తవమేమంటే ఇది "జ్ఞాన తత్వ వాదం" అనే శాఖ యొక్క తప్పుడు బోధలు గురించి చెప్పబడింది. శరీరమైనదంతా లేక పదార్థం అంతా చెడు అని వారు చెబుతున్నారు. ఈలాంటి ఆలోచనలు ఆలోచించినట్లయితే దేవుడు మానవ రూపంలో అసలు ఉండేనే ఉండడని. ఇంకో విధమైన వివరణను బట్టి చూస్తే ఎంత అబద్ధ బోధగావున్నదంటే యేసు ఏదో కనబడినట్టే కనబడ్డాడే గాని, శరీరాకారంలో ఉన్నట్లు ఒక స్వరూపంలో కనబడినాడు అంతేకాని నిజంగా ఆయనకు ఎముకలు, మాంసం లేదు అని అర్థమిస్తుంది. [8]బలహీనమైన గ్రీకు పత్రిలోనుండి "transgresseth" అని KJV తర్జుమా చేసింది. NIVలో "ముందుకు సాగువాడు" అని మరియు NRSV "క్రీస్తు బోధయందు నిలిచియుండక దానిని విడిచి ముందునకు సాగు ప్రతివాడు" అని తర్జుమా చేసాయి. NABలో క్రీస్తు బోధయందు నిలువక "ప్రగతిశీలియగుట" అని తర్జుమా చేసింది. [9]క్రీస్తు బోధనుండి దూరంగా వెళ్ళిపోయి ప్రగతి చెందిన విషయం యొక్క ఆలోచనలోని పాపమైయుంది; అతడు క్రీస్తు బోధలో నిలచినవాడు కాదు (Merideth, 270). [10]"యేసు క్రీస్తు శరీరధారియై వచ్చెననే" బోధను తెచ్చినవాడా కాదా అనేది మీ యొద్దకు వచ్చువారిని పరీక్షించవలెను (Johnson, 158; నొక్కి చెప్పింది తీసివేయబడింది).

[11]క్రీస్తు బోధ (KJV) ['ఉపదేశం'; NASB] "క్రీస్తు వ్యక్తిగతంగా తానే తెచ్చిన బోధ, తరువాత ఆయన శిష్యుల ద్వార అనుగ్రహించిన బోధ "[హెబ్రీయులకు 2:3] ... ఈ ప్రయోగాన్ని క్రొత్త నిబంధన బలపరుస్తుందని" కూడ ఒక వ్యాఖ్యాన కర్త వ్రాసాడు. (Brooke Foss Westcott, *The Epistles of St John* [London: William Clowes and Sons, 1883; reprint, Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1966], 230.) J. W. Roberts "క్రీస్తు బోధ" అనగా "క్రీస్తు ఉపదేశించిన బోధయని" అందరు అంగీకరిస్తారని మరియు "క్రీస్తును గూర్చిన బోధయని" అన్నాడు. (Roberts, 163-64.) [12]"శుభమని" (వచనం 10) అనే దానిని "విడ్కోలు చెప్పు" NASB తర్జుమా చేయగా, NIVలో "ఆహ్వానించు" అని ఉంది. అది "శుభ వచనం చెప్పుటకంటె అధికమైనది, సమాజమును విభజించు పనిలో సహాయం చేయుటను" సూచిస్తుందని Johnson అన్నాడు. (Johnson, 159.) [13]ఉదాహరణకు చూడు, మత్తయి 7:15; 24:24; అపొస్తలుల కార్యములు 20:29, 30; 1 తిమోతి 4:1, 2; 2 తిమోతి 4:1–4; 2 పేతురు 2:1; 1 యోహాను 2:18; 4:1; యూద 4. [14]మత్తయి 7:21–27; యాకోబు 1:22–25; 2:14–17 చూడు. [15]యెషయా 1:10–17; మీకా 6:6–8; మత్తయి 23:14, 23–28. [16]Richard Pectol, "Love in the Truth," *The Preacher's Periodical* 6 (November 1985): 14.